ప్రజాశక్తి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

గురువారం 1 జనవరి 2026 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మార్కాపురం

'వెలిగొండ' నీటిని ఇచ్చాకే..

ఓట్లు అడుగుతాం..

- 'మార్కాపురం జిల్లా' ఏర్పాటు చేశాం..
- అభివృద్ధికి సహకరిస్తాం..
- మంత్రి స్వామి

మాట్లాడుతున్న మంత్రి స్వామి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రాజాబాబు

ప్రజాశక్తి-మార్కాపురం

వెలిగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన తరువాత మాత్రమే ఓట్లు అడుగుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుచేస్తామని ఎన్నికల్లో సిఎం చంద్రబాబు మాట ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ▶ 2లో

సిఐటియు జాతీయ మహాసభలకు జిల్లా ప్రతినిధులు

సిఐటియు జిల్లా ప్రతినిధులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభలకు ప్రకాశం, బాపట్లజిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. బుధవారం ప్రారంభమైన ఈ మహాసభల్లో సిఐటియు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పెంట్యాల కల్పన, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ ప్రతినిధులుగా పాల్గొన్నారు.

'వెలిగొండ' నీటిని ఇచ్చాకే.. ఓట్లు అడుగుతాం..

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేయడంతో మార్కాపురం పట్టణ శివారులోని ఆర్అండ్ఆర్ కాలనీలోని పాఠశాల భవనాల సముదాయంలో ఏర్పాటు చేసిన 'మార్కాపురం జిల్లా' కలెక్టరేట్ కార్యాలయాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి మంత్రి స్వామి పండగ వాతావరణంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ హామీ ఇచ్చిన మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిలో కీలకమైన 'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' కూడా పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పాటుతో తన జన్మ ధన్యమైందన్నారు. ఎన్నికల్లో ఇక్కడి ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా చంద్రబాబు మాట ఇవ్వడం జరిగిందన్నారు. మార్కాపురం జిల్లా ఇచ్చి.. మాట నిలబెట్టారన్నారు. చంద్రబాబు ఇక వెలిగొండ ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తారని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు వద్ద చంద్రబాబుకు గుడి కట్టిస్తానని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఇంట్లో చంద్రబాబు ఫోటో పెట్టుకోవాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మారిటోరియం చైర్మన్ దామచర్ల సత్య తదితరులు మాట్లాడారు. మార్కాపురం ప్రాంతంపై సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని, వెలిగొండ కూడా పూర్తి చేస్తారని, రాబోవు కాలంలో మార్కాపురం మరింత అభివృద్ధి దిశగా ప్రయాణం సాగిస్తుందని చెప్పారు. ఇన్‌చార్జి కలెక్టర్‌గా పి.రాజాబాబు, జిల్లా ఇన్‌చార్జిగా ఎస్‌పి వి.హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.చిన్న ఓబులేసు, మార్కాపురం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, కనిగిరి ఆర్‌డిఓ కేశ వర్ధన్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాస్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయం ప్రారంభం

మార్కాపురం జిల్లా కేంద్రంగా ఎస్.పి. కార్యాలయాన్ని స్థానిక డిఎస్‌పి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ప్రారంభించారు. ఆ తరువాత ఇన్‌చార్జి ఎస్‌పిగా హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు చేపట్టారు. మంత్రి స్వామితో పాటు కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొని అభినందించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పొదిలి

ప్రజాశక్తి పొదిలి ప్రాంతీయ క్యాలెండర్‌ను టిడిపి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాడికొండ వెంకట్రావు, వరికుంట్ల అనిల్, మీగడ ఓబుల్‌రెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గౌస్ బాషా, పేరం బలరాంరెడ్డి, యాసిన్, కాటూరి హనుమంతరావు, కల్లూరి సోమయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లూరు: ప్రజాశక్తి గుడ్లూరు మండల క్యాలెండర్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. నిరంతరం వాస్తవాలు ప్రచురించే ప్రజాశక్తి అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎంపిడివో వై వెంకటేశ్వరరావు, కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

గుడ్లూరులో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశం హాల్లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పలు అభివృద్ధి పనులను ఆమోదించింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపురం రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 13 అభివృద్ధి పనులను ఆమోదించారు. వాటితో పాటు సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ డిఎంఎఫ్ నిధుల నుంచి సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు ప్రతిపాదించిన రూ.8.5 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు కూడా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీవీ రెడ్డి, మాణిక్యం, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, కౌన్సిలర్లు గొల్లపూడి కోటేశ్వరరావు, గోరంట్ల అంజలి, సోమ శేషాద్రి, బాబురావు, పి గంగయ్య, పొదిలి వెంకాయమ్మ, ఇందిరా, ఏ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

'కామూరి' అభిమానుల ఆధ్వర్యంలో
నేడు సేవా కార్యక్రమాలు

కామూరి రమణారెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని ఒంగోలు రోడ్డు కామూరి కార్యాలయంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి 55వ జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించనున్నట్లు కామూరి అభిమానులు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భారీ కేక్ కటింగ్ జరిపి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే మున్సిపల్ కార్మికులకు సన్మాన కార్యక్రమం, దుస్తుల పంపిణీ, వికలాంగులకు, హాస్పిటల్లలోని రోగులకు పండ్ల పంపిణీ, జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు కామూరి అభిమానులు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయ ఏవో దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయ ఏవో జి శారద కుమారి బుధవారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీడీవో డి సురేష్‌బాబు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని శ్రీహరిబాబు, ఎంపిపి బుడంగుంట విజయ, జడ్పిటిసి దుంపా రమణమ్మ తదితరులు శారద కుమారి దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీడీఓ సురేష్ బాబు మాట్లాడుతూ ఏవో శారద చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు పి రవికుమార్, యు అరుణ కుమారి, మండల పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు



ఏవో శారద కుమారి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఎస్ ప్రతాప్ కుమార్, చీమకుర్తి మండల పరిషత్ ఏవో జి. శ్రీనివాసరావు, జరుగుమల్లి, చీమకుర్తి, డిప్యూటీ ఎంపీడీవోలు కామేశ్వరరావు, శ్రీధర్‌బాబు, మండల పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పేదల సేవలో భాగంగా ఒంగోలు నగరం పేర్నమిట్ట పరిధిలోని 39వ డివిజన్ మద్రిచెట్టు కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని పెన్షన్లను బుధవారం పంపిణీ చేశారు. లబ్ధిదారులకు 4 వేల రూపాయల చొప్పున పెన్షన్లను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్‌బాబు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, ఎస్ఎన్ పాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'లో కలవడంపై హర్షం

ప్రజాశక్తి-ఉలవపాడు

కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపిన సందర్భంగా బుధవారం కరేడు గ్రామంలో ప్రజలు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి కొని సంబరాలు జరుపుకున్నారు. సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పొదిలి

ప్రజాశక్తి రంగుల క్యాలెండర్ ఆకర్షణీయంగా ఉందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి వి శ్రీ ప్రత్యూష అన్నారు. బుధవారం ప్రజాశక్తి కొర్డు కేలండర్‌ను, రంగుల క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ప్రజాశక్తి పత్రిక ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రజల కోసం పనిచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రమణ కిషోర్ న్యాయవాదులు తాడికొండ రామ్మోహన్‌రావు, ఉడుముల గురవారెడ్డి, ముల్లా ఖాదర్‌వలి, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విషజ్వరంతో బాలిక మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరులోని ఓ ప్రైవేట్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న నవ్య అనే బాలికకు విష జ్వరం సోకడంతో పాఠశాల యాజమాన్యం మండలంలోని పొట్లూరులో ఉన్న తల్లిదండ్రుల దగ్గరకు పంపించారు. బాలికను కావలి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలియటంతో పాఠశాల యాజమాన్యం స్కూలుకు బుధవారం సెలవు ప్రకటించారు.

ఆదర్శప్రాయుడు ఉపాధ్యాయులు కేశవరాజు

ఉద్యోగ విరమణ సభలో పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉపాధ్యాయులు జె కేశవరాజును ప్రతి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని పిడిఎఫ్ మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. శింగరాయకొండలోని ప్రభుత్వ హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జె కేశవరాజు పదవీ విరమణ సభ బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేశవరాజు ఉపాధ్యాయులుగా ఉంటూ యుటిఎఫ్‌లో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఎన్నో ఉద్యమాలలో పాల్గొని ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో పని చేస్తూనే అభ్యుదయ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించడం అంటే అది చిన్న విషయం కాదన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల మనుగడ చాలా కష్టంగా ఉందని ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకొని ముందుకు పోవాలన్నారు. అనంతరం కేశవరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ

సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్‌హై, కోశాధికారి మునిస్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణరావు, డాక్టర్ బి హరిబాబు, ఎంఇఓ కత్తి శ్రీనివాసరావు, డిసిసి కార్యదర్శి మర్రిబోయిన శ్రీనివాసరావు, రమణారెడ్డి, కొల్లూరు వెంకయ్య, ప్రభాకర్, బండి లక్ష్మీనారాయణ, జెట్టి సూర్యచంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొని రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయులు కేశవరాజును సన్మానించారు.

CHANGE OF NAME

I, **Syamala Adilakshmi** (Old Name), W/o. Raveendrareddy Kunduru, Resident of D.No: 2-25, Chinna Dasallapalli (Village), Pedda Dadallapallu (Post), Hanumanthunipadu (Mandal), Prakasam-523227, Andhra Pradesh. I have changed my name as **Kunduru Adilakshmi** (New Name), W/o. Raveendra reddy Kunduru, Hereafter my name is known as **Kunduru Adilakshmi** (New Name), W/o. Raveendrareddy Kunduru.

దస్తావేజులు పోయినది

నా క్లయింట్ గులుగులూరి రమణారెడ్డి, తండ్రి : రాములు, గులుగులూరి వారిపల్లి, కనిగిరి మండలం, ప్రకాశంజిల్లా, వారి సంజాయిషీ పొంద యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ది. 08-02-2019న నా క్లయింట్ జిరాక్స్ కాపీలు తీయించే నిమిత్తం మోటార్ సైకిల్‌పై గులుగులూరివారి పల్లి, కనిగిరి మండలం, ప్రకాశంజిల్లాలోని తన ఇంటి నుంచి బైపాస్ రోడ్‌లో వెళ్తుండగా కవరులో వున్నటువంటి ఒరిజినల్ లింకు దస్తావేజు రిజిష్టర్డు సేల్ డీడ్ నెంబరు 11005/2004, తేది 13-08-2004న పోయినది. దారిలో పైన తెలిపిన దస్తావేజు జారిపోయినట్లుగా గమనించి మరల వెనుకకు వెళ్లి విచారించగా దొరకలేదు. పైన తెలిపిన లింకు ఒరిజినల్ దస్తావేజు పోయినట్లుగా పోలీస్ కంప్లయింట్ కనిగిరి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చియున్నారు. పోలీస్‌వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ ది. 18-02-2019 పైన తెలిపిన దస్తావేజు దొరకలేదని ఇచ్చియున్నారు. సదరు లింకు దస్తావేజు ఎవరికైనా దొరికినచో పైన తెలిపిన అడ్రసుకు గాని, దిగువ తెలిపిన నా అడ్రస్‌కు గాని తెచ్చి ఇవ్వగలరు.

యస్.రామకృష్ణ, బిఏస్సీ, బి.ఎల్.,
అడ్వకేట్, విజయవాడ.
డోర్‌నెం. 42-4-69, ఫస్ట్‌ఫ్లోర్, సెకండ్‌లైన్,
ఆర్.ఆర్.డబ్ల్యు నెం. 520, రామకృష్ణాపురం,
విజయవాడ.
సెల్ : 8317556461, 9849613765

విజయవాడ
ది.31-12-2025

మహారాజశ్రీ
మార్కాపురం సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 4/2023

రువ్వల పాలంకయ్య .... వాది

వర్సెస్

చక్కా చంద్రిక (డైడ్) ఆమె వారసులు
చక్కా అనూష మరియు ఇతరులు ..... ప్రతివాదులు

టు,

1. చక్కా అనూష, తండ్రి: లేట్ సుబ్రమణ్యం, వయసు: 33 సం॥లు, గృహిణి, నివాసం: డోర్ నెం: 10/546, మార్కాపురం (పోస్ట్ అండ్ మండలం), ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపించినను జారీ కానందున శ్రీకోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా 02-01-2026వ తేదీన ఉన్నది. కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నీ హాజరు కొరకు పేపర్ పబ్లికేషన్ వేయటం జరిగినది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ లేదా ప్లీడర్ ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై నీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడును. ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి -త్తర్వులతో //

వాయిదా: 02-01-2026

నామా సుబ్బారావు,
వాది తరఫు అడ్వకేట్,
మార్కాపురం,
సెల్: 9441067352.

కరపత్రం ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ హిమవంశీ

తెలుగు మహాసభల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

మూడో ప్రపంచ తెలుగు మహాసభల కరపత్రాన్ని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జనవరి 3,4,5 తేదీలలో గుంటూరులో సత్యసాయి స్పిరిచువల్ సిటీ బొమ్మిడాల నగర్ హైవేలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా పండితులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆవిష్కరణ కార్యక్రమంలో బివి రమణ, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఏసుదాసు పాల్గొన్నారు.

ఇంటి పన్ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి

డిపిఒ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పంచాయతీలు అభివృద్ధి చెందినప్పుడు ఆదాయం వనరులు కూడా పెరుగుతాయని జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరావు అన్నారు. దోర్నాల మండలంలోని పలు ప్రాంతాలలో బుధవారం ఆయన పర్యటించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పలు రకాల పన్నులు కట్టినప్పుడు పంచాయతీలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతిరోజు కేటాయించిన ఇండ్లకు వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు కృషి చేయాలన్నారు డంప్ యార్డు పరిశీలించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి వసూళ్ల ప్రచారంలో భాగంగా ప్రధాన వీధుల్లో ఆన్‌లైన్ విధానంలో చెల్లించేలా స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసూనాదేవి, డిప్యూటీ ఎంపీడీవో శివ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ఫ్లెక్సీలు తొలగించడం హేయం

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని వైసీపీ నాయకుల ఫ్లెక్సీలు, కటౌలు తొలగించడం హేయమైన చర్య అని నియోజకవర్గ వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి అన్నారు. జనవరి 1వ తేదీ తన జన్మదిన వేడుకల సందర్భంగా వైసీపీ నాయకులు, అభిమానులు తనపై, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై అభిమానం చూపుతూ పట్టణంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లు మున్సిపల్ అధికారులు తొలగించడం హేయమైన చర్య అన్నారు. తన అభిమానులు పలు కూడళ్లలో ఫ్లెక్సీల ఏర్పాటుకు, ప్రైవేట్ స్థలాలలో కటౌట్ల ఏర్పాటుకు అనుమతులు పొందడానికి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినా అధికారులు స్పందించడం లేదని అన్నారు. తన ఫ్లెక్సీలు, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కటౌట్లు తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు.

బీదకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా నిమితులైన బీద రవిచంద్రను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్రను ఇంటూరి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చేజర్ల వెంకటేశ్వరరెడ్డిని కూడా కలిసి సత్కరించారు.

120 మందికి దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

కొండపిలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బూసరపల్లి మస్తాన్ ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులకు, అనాథలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు బాలిశెట్టి కొర్నేలు, వైసిపి నాయకుడు షేక్ మస్తాన్, హుస్సేన్‌బి, మస్తానీ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు రమణారెడ్డి

సిపిఎం సీనియర్ నాయకులు జాలా అంజయ్య

ప్రజాశక్తి-గుడ్లూరు

కామ్రేడ్ కొర్శిపాటి రమణారెడ్డి ఆశయాల బాటలో అందరూ నడవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య అన్నారు. గుడ్లూరులో రమణారెడ్డి స్వగృహం దగ్గర సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన కామ్రేడ్ రమణారెడ్డి సంతాపసభ బుధవారం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జాలా అంజయ్య మాట్లాడుతూ కామ్రేడ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో గుడ్లూరులో తొలిసారిగా 1972 ప్రాంతంలో సిపిఎం శాఖ ఏర్పాటు అయిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో ప్రజా పోరాటాలు ఉధృతంగా సాగాయన్నారు. కామ్రేడ్ రమణారెడ్డి నిరాడంబరంగా జీవనం సాగిస్తూ పేద ప్రజల హక్కుల కోసం, దోపిడీకి అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో యువత పనిచేయాలని, అప్పుడే ఆయనకు ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని జాల అంజయ్య అన్నారు. రమణారెడ్డి సమకాలీకులు, సీనియర్ సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ రమణారెడ్డి తొలుత భౌతిక వాదిగా మారి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ కార్యదర్శి ఎస్‌ఏ గౌసు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ మస్తాన్, సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ అధ్యక్షులు టి మాల్యాద్రి, సిపిఎం చేవూరు నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఐద్వా కమిటీ నాయకులు మున్వర్ సుల్తాన్, మల్లిక, గుడ్లూరు మండలం నాయకురాలు సుంకర విజయలక్ష్మి, కోటేశ్వరమ్మ గుడ్లూరు సిపిఎం సీనియర్ నాయకులు దామ కృష్ణయ్య, ఎస్‌కే ఖాదర్ బాషా, డి బాలకోటయ్య, ఎం సుభాన్, కొమరగిరి అంజయ్య తదితరులు పాల్గొని కామ్రేడ్ రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సభలో మాట్లాడుతున్న జాలా అంజయ్య

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-పొన్నలూరు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి బుధవారం పెన్షన్‌ను పంపిణీ చేశారు. పొన్నలూరు మండలంలోని రాజోలపాడు, కొత్త పాలెం, కె అగ్రహారం గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి స్వామి పెన్షన్ పంపిణీ చేశారు. కె అగ్రహారం గ్రామంలో శివాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సబ్ కలెక్టర్ హిమవంశి, మాజీ ఎంపిపి కొండ్రగుంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకుల కర్ణ కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్‌బాబు, మండల మురళీమోహన్, సర్పంచ్ చిన్న మస్తాన్, పిల్లి వెంకట్‌నారాయణ, పసల రమణయ్య, ఉన్నం శ్రీనివాసరావు, పిల్లి కృష్ణారెడ్డి, అనుమాల సుధాకర్, కోటిరెడ్డి, చక్రవర్తి, తహశీల్దారు వి పుల్లారావు, ఎంపిడివో డాక్టర్ పి సుజాత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొన్నలూరు మండలంలో పింఛన్ల పింఛన్ల పంపిణీలో మంత్రి స్వామి

గిద్దలూరు: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమం, సంతోషం అందుతున్నాయని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలోని రాచర్ల రోడ్డు పూలబజారులో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. వృద్ధులకు, దివ్యాంగులకు, పెన్షన్ నగదును అందజేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు ఛైర్మన్ దుత్తా బాలఈశ్వరయ్య, స్థానిక తెలుగుదేశం నాయకులు పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, బద్రి బాషా, అబ్బు ఓబయ్య, ఓబిలిబోయిన వెంకటయ్య, బొజ్జా రంగనాథ్ పట్టణ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్: తీరప్రాంత గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు మండలం మొండివారి పాలెం, ఆవులవారిపాలెం గ్రామాల్లో మత్స్యకారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పింఛన్ నగదును అందించారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు ఆవుల శీను పోలుగంగు కృష్ణ, గొల్లపోతు ప్రసాద్, అట్ల కోటయ్య, చేపల రమణయ్య, ఆవుల సుబ్బయ్య, మిరియం మురళి, జడ శ్రీను, గద్దగుంట శ్రీను, పెద్దబాబు, చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, కాకు నాగేశ్వరరావు, పాలకీర్తి శంకర్, సచివాలయ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు..

టంగుటూరు: పేదల సేవకు ప్రభుత్వం అంకితమైందని, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నట్లు ఎం నిడమాలూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య పిలుపుతో టంగుటూరు మండలం ఎం నిడమలూరు గ్రామంలో బుధవారం పెన్షన్ పంపిణీ చేశారు. కొత్తగా గ్రామానికి వచ్చిన స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులు నిడమాలూరి సుబ్బులు, కర్పూరపు సామ్రాజ్యం, కొప్పోలు సాయమ్మలకు ఎం నిడమలూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యకమంలో ఐటీడీపి కాకుమాని శ్రీనివాస్, టీడీపీ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు, జనసేన నాయకులు మేళం శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: కందుకూరు మండలం కొండికందుకూరు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు టిడిపి నాయకుడు రెబ్బవరపు మాల్యాద్రి సచివాలయం ఏఎన్ఎం మద్దాళి అరుణతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ పేదలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించి వారి కళ్లల్లో ఆనందాన్ని చూడడమే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో కందుకూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఇంటూరి పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు.

మంత్రి స్వామి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరం జిల్లాలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, యువతకు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, ప్రజలకు తాగునీటి సౌకర్యం, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పచ్చదనం, పరిశుభ్రతకు చర్యలు చేపట్టామన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి. నూతనోత్సాహంతో కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను చేరుకోవాలని మంత్రి స్వామి ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే తాటిపర్తి శుభాకాంక్షలు

యర్రగొండపాలెం : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. 2026 ఏడాది ప్రతి ఒక్కరికీ శుభాలు చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివెరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష వెల్లిబుచ్చారు.

'గూడూరి శుభాకాంక్షలు

యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని అన్నారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతున్ని ప్రార్థించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలు ఫలించాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నిరంతర కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాలన్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఎరిక్షన్‌బాబు ఆకాంక్షించారు.

గిన్నిస్‌బుక్‌లో స్థానం సాధించిన చిన్నారులు

గిన్నిస్‌బుక్‌లో చిన్నారులకు స్థానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంకు చెందిన పలువురు చిన్నారులు కళా రంగంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబరు 27వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో కళా వైభవం-2 పేరుతో కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 4,608 మంది చిన్నారులు పాల్గొన్నారు. 40 నిమిషాల పాటు నృత్య ప్రదర్శన చేసి గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. ఈ అపురూప ఘట్టంలో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర భరత నాట్య అకాడమీ చిన్నారులు పాలుపంచుకున్నారు. నాట్య గురువు మందుల భారతీ నాయుడు శిక్షణలో ఆముదం సిరి చందన, మందుల సాయి ఆహ్లాదిత, ఎం దీక్షిత కృష్ణ శ్రీ, షేక్ షఫీయా, పిడికిటి నవ్యశ్రీ, దగ్గుమాటి జాన్వికి, తోట అమృత సాయి నృత్య ప్రదర్శనలో పాల్గొని ఈ రికార్డు సొంతం చేసుకున్నారు. 2023లో జరిగిన కళా వైభవం-1 లోనూ ఈ అకాడమీ చిన్నారులు పాల్గొని మొదటి గిన్నిస్ రికార్డు సాధించారు. రెండోసారి ఈ రికార్డు సాధించడంపై పట్టణంలోని ప్రముఖులు, కళాకారులు చిన్నారులను, నాట్య గురువును అభినందించారు. వెనుకబడిన ప్రాంతంలోని చిన్నారులను విశ్వ వేదికపై నిలబెట్టినందుకు ప్రశంసించారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

మోటార్ సైకిల్ ర్యాలీలో సిఐటియు

బైకు ర్యాలీ చేస్తున్న సిఐటియు కార్యకర్తలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం కావాలని కాంక్షిస్తూ ఒంగోలులో బుధవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు బస్టాండ్ లోని యూనియన్ బ్యాంక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్, చర్చి సెంటర్, ట్రంక్ రోడ్, మస్తాన్ దర్గా, అద్దంకి బస్టాండ్ మీదుగా ఒంగోలు డిపో వరకు సాగింది. పోరాట సంకల్పానికి ప్రతీకగా కార్యకర్తలు ఎర్ర బెలూన్లు ఎగురు వేసి కార్మికుల ఐక్యత, పోరాట సంకల్పాన్ని చాటారు. సిఐటియు సీనియర్ నాయకులు జి నరసయ్య ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న అఖిల భారత మహాసభలు కేవలం సమావేశాలు మాత్రమే కాదని అన్నారు. కార్మికుల సమస్యలపై దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణతో పాటు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకునే ఉద్యమానికి ఈ మహాసభలు బలం చేకూరుస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. జనవరి 4న నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్, నగర నాయకులు బివి రావు, జి రమేష్, తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె శ్రీనివాసరావు, విజయ్, కె గోపి, ఆర్ శ్రీనివాసరావు, అనిత, ఎస్ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం అయ్యప్పరెడ్డి, ఒంగోలు డిపో నాయకులు యు హరిబాబు, ఎస్ రవి, డి ఏడుకొండలు, ఎస్ కె హుస్, పెన్షనర్ సంఘం నాయకులు ఎన్ వీరాస్వామి, సిహెచ్ రాంబాబు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, మెడికల్ రిప్రజెంట్ యూనియన్ నాయకులు కృష్ణమోహన్, బిల్డింగ్ కార్మిక యూనియన్ నాయకులు భవన్నారాయణ, ఆటో యూనియన్ నాయకులు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కనిగిరి : డిసెంబర్ 31 నుంచి ప్రారంభమై జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పట్టణం లోని సుగుణావతమ్మ హాస్పిటల్ సెంటర్‌లో సిఐటియు పట్టణ కన్వీనర్ పి నరేంద్ర ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సిఐటియు మహాసభల ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాల్యాద్రి, శివ, వలి, మల్లేశ్వరి, ఆదిలక్ష్మి, రూఫియా, తిరుపతమ్మ, శాంత కుమారి, లక్ష్మమ్మ, లాలీబీ పాల్గొన్నారు.

పర్చూరు : సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక బొమ్మల సెంటర్లో ప్రదర్శన నిర్వహించారు. జనవరి 4న జరిగే బహిరంగ సభకు కార్మికులు, ప్రజలు హాజరు కావాలని కోరారు. కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో కె శ్రీనివాసరావు, సిఐటియు కార్యదర్శి బి చిన్నదాసు, ఎం దేవిడ్, చిమట వెంకటేశ్వర్లు, పోతురాజు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

పర్చూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు కార్మికులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, పర్చూరు ఏఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, ప్రజాశక్తి బ్యూరో ఎస్‌వి బ్రహ్మం, డివిజన్ ఇంచార్జి సురేష్, చీరాల ఆర్డిఒ చంద్రశేఖర్ నాయుడు, టిడిపి అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, మార్కెటింగ్ మండల ప్రత్యేక అధికారి రమేష్, సర్పంచి ఏజర్ల ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల : 'ప్రజాశక్తి నూతన క్యాలెండర్, డైరీని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ డానియల్ జోసెఫ్, ఎఎంసి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ జావేద్

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు 'ప్రజాశక్తి దిన పత్రిక' ప్రచురించిన 2026 క్యాలెండర్‌ను ఎంపిడిఒ జావేద్, ఎఒఇఒ సిహెచ్ గోపి, ఇఒఆర్ డి కృష్ణ, ఎపిఒ రేణుక, సునీత బుధవారం ఆవిష్కరించారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్

సంతమాగులూరు: ప్రజాశక్తి తెలుగు దినపత్రికకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్, సిఐ కె వెంకట్రావు, ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు. సిఐ కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి వై ఎలమంద, ఎస్సీ సెల్ నాయకులు పత్తిపాటి వీరయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు మోతాదు భాషా పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సాయం

ప్రజాశక్తి - బాపట్ల

అగ్ని ప్రమాద బాధితులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని భర్తిపూడిలో అగ్నిప్రమాదంలో పూరిల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన తకర్తి ప్రభుదాస్ కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీమా కోటేశ్వరరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, బొగ్గవరపు శివ, కోశాధికారి జోగి సువర్ణరాజు, బండ్రెడ్డి అంకమ్మరావు, విన్నకోట శ్రీనివాసరావు, పెద్దమళ్ళ శ్రీకాంత్, నూతి శ్రీను, కొత్త మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

మండలంలోని పెదరాజుపాలెం పాఠశాల హెచ్‌ఎం శివప్రసాదాచారి బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయనకు సన్మానం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు శివప్రసాదాచారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓలు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జునరెడ్డి, ఏపిటిఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఎస్ పురం అధ్యక్షులు తోట శ్రీనివాసులు, బిటిఎ మార్కాపురం జిల్లా అధ్యక్షులు ఎల్ ఆదోని, యుటిఎఫ్ నాయకులు సాంబశివరావు, ఎస్టియు నాయకులు బి వెంగళరెడ్డి, టిడిపి పామూరు అధ్యక్షుడు వల్ల నరసింహారావు, అట్లూరి రామకృష్ణం రాజు, ఎంపిటిసి ఇర్రి కోటిరెడ్డి, హెచ్‌ఎంలు బి దేవిడ్, ఎస్‌ఎం షరీఫ్, ఖాదరున్నీస బేగం, ఒంగోలు వెంకటేశ్వర్లు, ఎస్ చౌడేశ్వరమ్మ, బోడా ప్రసాద్, కమ్మనేతి వెంకటేశ్వర్లు, జెఎస్ ఆనంద్ బాబు, కె చెన్నయ్య, హామద్, సిహెచ్ సునీతా దేవి, డి పున్నమ్మ పాల్గొన్నారు.

శివప్రసాదాచారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజలకు పాలన చేరువ చేసేందుకే

ప్రజాశక్తి - అద్దంకి

పాలనను ప్రజలకు మరింత చేరువకు తీసుకురావాలన్న ఉద్దేశంతో కొత్తగా కొన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. ప్రకాశం జిల్లాలో అద్దంకిని విలీనం చేసి ఏర్పాటు చేసిన ఆర్‌డిఒ కార్యాలయాన్ని కలెక్టర్ పి రాజాబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతూ దర్శి నియోజకవర్గం లోని మండలాలను కలిపి 10 మండలాలతో ఆర్‌డిఒ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్కాపురం జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే వినతుల్లో ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలపై రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29 నుండి జిల్లా కేంద్రంలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయంలో కలెక్టర్, ఆర్డిఒ

ప్రతిభా పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - దర్శి

ఈనెల 3న జరిగే టాలెంట్ టెస్ట్ గోడపత్రికలు స్థానిక ఎంఇఒ కె మాలకొండయ్య, బి రమాదేవి బుధవారం ఆవిష్కరించారు. తాళ్లూరు మండలం బొద్ది కూరపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థుల కోసం ఈ నెల 3న పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని ప్రశంసించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్రవంతి, సుబ్బారావు, ఓబులరెడ్డి, కోటిరెడ్డి, ప్రసాదు, మహాలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు కమ్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ

కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి - బాపట్ల

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో రూ.468 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టినట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్ల నిర్మాణం, సూర్యలంక బీచ్ అభివృద్ధి, కలెక్టరేట్, అంతర్గత రోడ్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.1.28కోట్లతో పశువుల షెడ్లు, రూ.97.52 కోట్లతో సూర్యలంక బీచ్ అభివృద్ధి, రూ.11 కోట్లతో ఓడరేవు, బాపట్ల, సూర్యలంక రోడ్డు, ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్‌పై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మై టిడిపి యాప్' ద్వారా విజయవంతం చేసిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు గోలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రేయ, శివసాంబిరెడ్డి, తాతా జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

బిటిఎ జిల్లా అధ్యక్షునిగా ఆంథోని

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

బహుజన టీచర్స్ అసోసియేషన్ మార్కాపురం జిల్లా అధ్యక్షునిగా సిఎస్‌పురం ఎస్టి పాఠశాల హెచ్‌ఎం ఎల్ ఆంథోనీని ఎన్నుకున్నారు. మార్కాపురం ఎన్జీఒ భవన్‌లో జరిగిన బిటిఎ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. బిటిఎ రాష్ట్ర నాయకులు మెడబలిమి మునలయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దద్దాల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు నల్లబోతుల శ్రీనివాసులు, అధ్యక్షులు లక్కిపోగు ఆంథోనీ, ప్రధాన కార్యదర్శి జగన్నాధం నాగయ్య, ట్రెజరర్ పాపబత్తిన నాగశ్వరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ గొరిగే రంగారావు, ఉపాధ్యక్షులు కొండేపోగు ప్రదీప్ కుమార్, దేశావత్ టావుర్ నాయక్, జమ్ముల శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇట్టా రాంబాబు, మండ్ల సజీవ రాజు, దద్దాల శ్రీనివాస్ యాదవ్, మెడబలిమి మునలయ్య, తుడెద్ది వెంకటేశ్వరరావు, దేవేంద్ల బాలయ్య, కాశయ్య, శంకరన్ను ఎన్నుకున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బిఎన్.విజయ్‌కుమార్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రజాశక్తి మద్దిపాడు మండల క్యాలెండరును ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ఆవిష్కరించారు. బుధవారం ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు అడక స్వాములు, టిడిపి మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మార్నేని రాఘవ, దుగ్గినేని నరసింహారావు, గోరంట్ల చిరంజీవి, ముప్పా రవి, చిట్టిమాల శ్రీనివాసరావు, కావూరి విజయ్ రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడు మండలం ప్రజాశక్తి క్యాలెండరును తహశీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ జయకృష్ణ, విఆర్‌వోలు ఎర్రసుబ్బయ్య, సుబ్బరామయ్య, భవాని, భాగ్యరావు, సౌజన్య పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొండపిలో..

కొండపి: ప్రజాశక్తి కొండపి మండల క్యాలెండర్‌ను ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి, తహశీల్దారు శీలం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. బుధవారం నాడు కొండపి మండలంలోని వెన్నూరులో పంచాయతీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు అండగా నిలబడేది ప్రజాశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రాజు, నాయకులు శ్రీనివాసరావు, పులిచర్ల రవి పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-చీమకుర్తి

విశాఖపట్నంలో జరుగుతున్న అఖిల భారత సిఐటియు మహాసభలు ప్రారంభమైన సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక ఎన్ఎస్‌పి కాలనీ నుంచి సిఐటియు కార్యాలయం వరకు కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో తొలిసారిగా జరుగుతున్నాయని అన్నారు. జనవరి 4వ తేదీన జరిగే భారీ బహిరంగ సభలో అధిక సంఖ్యలో కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బిందె ఆంజనేయులు, ఈ నాగయ్య, శంకర్, నాగరాజు, సిహెచ్ కొండయ్య, రైతు సంఘం మండల నాయకులు కొల్లూరు వెంకటేశ్వర్లు, టి రామారావు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

సీనియర్ పేపర్‌బాయ్ సుబ్బారావును సత్కరిస్తున్న సిపిఎం నాయకులు, ప్రజాశక్తి సిబ్బంది

'ప్రజాశక్తి'లో నూతన సంవత్సర వేడుకలు

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మద్దిపాడు : స్థానిక ఏడుగుండ్లపాడులోని ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు, మహిళలకు ఆటలపోటీలు నిర్వహించి..బహుమతులు అందజేశారు.

- **హరిహరక్షేత్రంలో..**

చీమకుర్తి హరిహర క్షేత్రంలో బుధవారం అర్ధరాత్రి నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు

- ప్రజాశక్తి, చీమకుర్తి

'అంగన్‌వాడీ' పరిసరాలు పరిశుభ్రం

- కేంద్రాన్ని తనిఖీ చేసి శుభ్రం చేయించిన సూపర్‌వైజర్ జ్యోతి
- ప్రజాశక్తి వార్తకు స్పందన

పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం దేవనగరం గ్రామం అంగన్‌వాడీ కేంద్రాన్ని గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ జ్యోతి బుధవారం తనిఖీ చేశారు. అపరిశుభ్రంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను ఆమె అక్కడే ఉండి శుభ్రం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ అపరిశుభ్రంగా ఉన్న చెత్తాచెదారం తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.

జిల్లా స్థాయిలో ర్యాంకులు తీసుకురావాలి

ప్రజాశక్తి-జరుగుమల్లి

విద్యార్థులు స్టడీ (అవర్స్) తరగతులను సద్వినియోగం చేసుకొని జిల్లా స్థాయిలో మార్కులు, ర్యాంకులు సాధించాలని, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జరుగుమల్లి వ్యవసాయాధికారి కాశీవిశ్వనాథ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 రోజులు 10వ తరగతి విద్యార్థుల ప్రతిభ, స్టడీ అవర్స్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిర పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రతి రైతు ప్రకృతి వ్యవవసాయ పద్ధతులు పాటించినట్లయితే తక్కువ పెట్టుబడితో మంచి పంటలు అధిక దిగుబడి సాదించవచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజరు సుభాషిణి తెలిపారు. టంగుటూరు మండలంలోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ విభాగం వారు భవిష్యత్ తరాలకు దాని గురించి వివరించారు. జాతీయ మిషన్, ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తూర్పునాయుడుపాలెం, వల్లూరు, ఆలకూరపాడు, మల్లవరప్పాడు, జమ్ములపాలెం గ్రామాలను దత్తత తీసుకున్నామని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించినట్లయితే తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించవచ్చునని ఎపిఎం సుబ్బారావు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని వ్యవసాయాధికారి డి యుగంధరరెడ్డి తెలిపారు.

అధికారిని సత్కరిస్తున్న ఆడిట్ అధికారి పి రాజ్యం

ఆడిట్ అధికారి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయంలో సహాయ ఆడిట్ అధికారిగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన విఆర్ఎస్ ప్రసాద్ సేవలు అభినందనీయమని జిల్లా ఆడిట్ అధికారి పి రాజ్యం అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సహాయ ఆడిట్ అధికారి విఆర్ఎస్ ప్రసాద్‌ను బుధవారం కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి పి రాజ్యం, సహాయ ఆడిట్ అధికారి టి సుబ్రమణ్యం, ఆడిటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

కోలాహలంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆటలు దోహదపడ తాయని టిడిపి నాయకులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. స్థానిక గూడవల్లి వనజ చంద్ర పబ్లిక్ స్కూల్ నందు గత రెండు రోజులుగా భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖా మై భారత్ గుంటూరు, మత్తి శివ శంకరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, 200, 100 మీటర్ల రన్నింగ్, షాట్ ఫుట్ ఈవెంట్లలో పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. ఆటల పోటీలను రేపల్లె ఎఎంసి వైస్ చైర్మన్ గోగినేని వసుధ, జనసేన పీఏసీ మత్తి భాస్కరరావు ప్రారంభిం చారు. కార్యక్రమంలో డాక్టర్ కొడాలి రామ్ మోహనరావు, ప్రిన్సిపల్ ఎం శ్వేత, పివి చింతారావు, జివి సుబ్బారావు, పి కృష్ణమూర్తి, వై రామ్ కిరణ్, అడ్వకేట్ యార్లగడ్డ ధర్మ తేజ, మండే ప్రసాద్, గాదె శివ, మత్తి యానాదిరావు పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

తెలుగుదేశం బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షునిగా ఆలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా నక్కల రాఘవను ఎంపికకు సహకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను పంగులూరు మండలం అలవలపాడులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పంగులూరు

యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్‌ను ఎంఇఒ కె నాగభూషణం, వీరాంజనేయులు బుధవారం ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి స్వర్ణ వెంకట దుర్గ వరప్రసాద్, రావి శ్రీనివాసరావు, వేల్పుల ఏడుకొండలు, బి సుబ్బారావు, యుటిఎఫ్ అధ్యక్షులు బి రవిచంద్రబాబు, ప్రధాన కార్యదర్శి దామా రామాంజనే యులు, వి మధుసూదనరెడ్డి, ఎం రామారావు, కె శ్రీనివాస్ కుమార్, జిల్లా కౌన్సిలర్ ఎం రమాదేవి, ఎస్‌కె బడే సాహెబ్, ఎన్ హనుమంతరావు పాల్గొన్నారు.

దర్శి : యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఎంఇఒ కె మాలకొండయ్య, బి రమాదేవి ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, నాయకులు కె శ్రీనివాసరావు, కె రామారావు, జె రవి, వి రామిరెడ్డి, షేక్ అల్లాభకష్ మీరా, ఐ వెంకటేశ్వర్లు, పి ఖాసిం, మహిళా కార్యదర్శి బొగ్గవరపు జ్యోతి, పి ఆదిశేషయ్య, పి శ్రీనివాసరావు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, డి వెంకటరెడ్డి, పి సుధాకరరావు పాల్గొన్నారు.

పెన్షన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - కనిగిరి

మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్ నగదు పంపిణీతీరును పరిశీలించారు.

సైకిల్ మంచిది...: గొట్టిపాటి

ప్రజాశక్తి - పంగులూరు

సైకిల్ మంచిదని, సైకిల్ పార్టీ మంచిదేనని, రోజు సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం బాగుపడటమే కాకుండా, విద్యార్థులకు నడిచే పని లేకుండా కొంత సమయం కలిసి వస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సైకిల్ గుర్తున్న తెలుగుదేశం రాష్ట్రంలో ప్రజల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. మండలంలోని నూజెళ్ళపల్లి, అలవలపాడు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నూజెళ్లపల్లి, కనకాలవారిపాలెం, మల్లంభట్ల వారి పాలెం గ్రామాలకు నీరందించే కుంట అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నూజెళ్లపల్లిలో రూ.20 లక్షల జెడ్‌పి నిధులతో నిర్మిం చిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. మద్దినేని కృష్ణ చైతన్య తండ్రి శివన్నారాయణ జ్ఞాపకార్థం హరిజనవాడ స్మశాన వాటికకు 46 సెంట్లు భూమి కొనుగోలు చేసి రూ.15 లక్షలతో అర్చి నిర్మించి అభి వృద్ధి చేశారు. రూ.5లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించి న బస్సు షెల్టర్, మద్దినేని గురుస్వామి కుటుంబ సభ్యు లు రూ.9 లక్షలతో నిర్మించిన ఆడిటోరియం, తెలుగు దేశం కార్యాలయాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ మోహిన బాద్ 590 సైకిళ్లను సమకూర్చారు. ప్రీమి యర్ ఎనర్జీస్ అధినేత కార్తీక్, అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమాల్లో నూజిలపల్లి యువనేత మద్దినేని కృష్ణ చైతన్య, ఎం అనంతరాజు, తహశీల్దారు సింగారావు, ఎంపిడిఒ స్వరూపరాణి, ఈఓఆర్‌డిఒ సుమంత్, శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎఇ హనుమంతరావు, ఎపిఒ సంతో షం, ఎపిఎం కోటేశ్వరరావు, ఎంఈఓలు నాగభూషణం, వీరాంజనేయులు, ఎఒ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో వార్షిక స్పోర్ట్స్ మీట్ బుధవారం నిర్వహించారు. ఐడిపిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ పైనం సాయి రంగారెడ్డి, తెలంగాణ హెడ్ సిహెచ్ రామరాజు, ఐడీపీఎస్ చెరుపల్లి ప్రిన్సిపల్ మణి వర్మ, నాన్ అకాడమిక్ డైరెక్టర్ వి సుధా మాధవి, ఐడీపీఎస్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ రవి ప్రకాష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ పైనం సాయి రంగారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, క్రీడా స్ఫూర్తి, జాతీయ సేవాభావం పెంపొందుతాయని అన్నారు. ప్రిన్సిపల్ మణి వర్మ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఇంటింటికీ సురక్షిత జలాలు : ఎంఎల్ఎ ఉగ్ర

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించే దుకు తగిన చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. పట్టణంలోని 5వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మేనేజర్ ప్రసాద్, సీఐ యు శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యూత్ అధ్యక్షులు అచ్చాల రవి, 5వ వార్డు అధ్యక్షులు బి రామసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, వివిఆర్ మనోహర రావు, తమ్మినేని సురేంద్రరెడ్డి, ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, కొల్లూరి శ్రీనివాసులు, మనోజ్‌రెడ్డి, పచ్చవ చంద్రశేఖర్, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, జకరయ్య, జిలాని, అంజి నాయుడు, చీర్ల నాగార్జున యాదవ్, నజీముద్దీన్, కోటా సురేష్, చింతలపూడి తిరుపాలు, గుడిపాటి ఖాదర్, వెన్న శ్రీను, జంషీర్ అహ్మద్, పెన్నా వెంకటేశ్వర్లు, షరీఫ్, ఫయాజ్, మూలే బాలిరెడ్డి, గౌడ్, కె సతీష్, రాచర్ల వెంకటనా రాయణ, ఈదర రవికుమార్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

5వ వార్డులో పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

శంకుస్థాపన చేస్తున్న ఎంపి కృష్ణప్రసాద్

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక పెద్ద మసీదు దగ్గర రూ.20లక్షలతో నిర్మించ నున్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, కమిషనర్ కాకర్ల సాంబశివరా వు, టిపిఒ గోవర్ధన్, షేక్ జమీర్, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం మురహరరావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు షేక్ సలీం, జామి యా మసీదు కార్యదర్శి షేక్ మొహిద్దీన్, టిడిపి వార్డు అధ్యక్షులు పఠాన్ గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ జివి కృష్ణారావు

పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి

ప్రజాశక్తి - వీసీపల్లి

పాఠశాల నిర్వహణ పట్ల ఎంపిడిఒ జివి కృష్ణారావు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని పెద ఇర్లపాడు జడ్పీ హైస్కూల్లో బుధవారం పరిశీలించారు. తరగతి గదుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, కిచెన్ షెడ్డు, డ్రెస్ కోడ్, రిబ్బన్ విధానం పరిశీలించారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతిలో రిబ్బన్ విధానాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కిచెన్ హాలు సరిపోవటం లేదని, పాత తరగతి గదులు మరమ్మతులకు గురయ్యాయని, నాడు నేడు పనులు కొన్ని అసంపూర్ణంగా మిగిలిపోయాయని తెలిపారు.

మిఠాయి విక్రయిస్తున్న దృశ్యం

మిఠాయి దుకాణాల్లో సందడి

ప్రజాశక్తి - పర్చూరు

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్వీట్ షాపులు ప్రత్యేకంగా అలంకరించిన విద్యుత్ దీపాలతో చీరాల, చిలకలూరిపేట, ఇంకొల్లు రోడ్లల్లో ఏర్పాటు చేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వీట్ షాపు ప్రొప్రైటర్ సమ్మెట శ్రీనివాస రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ సంవత్సరం 60 రకాలు స్వీట్లను తయారు చేశామని, వాటిలో బెంగాలీ స్వీట్, బెం గాలీ పాన్, నేతి కళాకాని, ఖర్జూర కళాకాని, డ్రైఫ్రూట్ హ ల్వా, గులాబ్జామ్, మలై లడ్డు తయారు చేశామని తెలిపారు.

అభివృద్ధి పథంలో నడిపిస్తాం

ప్రజాశక్తి -మార్టూరు

కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గతేడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేశాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థికి ప్రథమ బహుహుమతి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక భవిత కేంద్రంలో చదువుతున్న విద్యార్థి మున్నంగి రత్న కుమార్ జిల్లా స్థాయి ఆర్ట్స్, కల్చర్ పోటీల్లో తప్పెట వాయించడంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థి విభాగంలో బహుమతి ఐఇ వింగ్ సమన్వయకర్త ఎం జోత్స్న అందజేశారు. బహుమతి సాధించిన విద్యార్థిని ఐఇఆర్టీ ఉపాధ్యాయులు సురేష, చంద్రశేఖర్ అభించారు.

అధ్వానంగా తెనాలి రోడ్డు

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని చుండూరు నుండి పెద్ద గదేలవర్రు, చిన్న గదేలవర్రు, చిన్నపరిమి మీదుగా తెనాలి వెళ్ళు రోడ్డు పెద్ద పెద్ద గుంతలుగా ప్రమాదకరంగా అస్తవ్యస్తంగా ఉండడంతో బస్సులో ప్రయాణించడం కష్టం గా ఉందని బస్‌లో ప్రయాణించే టప్పుడు చాలా ఇబ్బంది పడుతు న్నామని తెలిపారు. ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటే బాధ, భయపడుతున్నామని వాహన దారులు వాపోతు న్నారు. వాహనాలు పాడవుతున్నాయని చెబుతున్నారు. అధికారులు పట్టించుకోవటం లేదని తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జల్సాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ టి అనిల్ కుమార్ తెలిపారు. మండలంలోని నడింపల్లికి చెందిన చందోలు జస్వంత్ అలియాస్ సిద్ధు అనే యువకుడు 10వ తరగతి చదువుకొని జల్సాలకు బానిసై ద్విచక్ర వాహనాలు చోరీ చేసి విక్రయిస్తున్నాడని తెలిపారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఇంళ్ల ముందు నిలిపిన బైకులను దొంగిలించి వాటిని విక్రయించి ఆ డబ్బులతో జల్సాలకు పాల్పడ్డాడని, మరొక ఇద్దరు వ్యక్తులు నిందితునికి సహకరించిన్నట్లు గుర్తించినట్లుగా తెలిపారు. రూ.2.35లక్షల విలువైన నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

ప్రజాశక్తి - కనిగిరి

మున్సిపల్ నూతన కమిషనర్ పర్వతనేని శ్రీధర్‌ను పట్టణ యూత్ అధ్యక్షులు అచ్చాల రవి మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. పట్టణంలోని 20 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి యూత్ నాయకులు తమ్మినేని సురేంద్రరెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి ఉన్నారు.

పెన్షన్ల పంపిణీ సామాజిక బాధ్యత

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - ఇంకొల్లు

దీర్ఘకాలింగ అపరిస్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద పేదలకు పెన్షన్ల పంపిణీ సభ బుధవారం నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఇరువురు మొక్కలు నాటారు. పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్ కె లవన్న, చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు,మండల ప్రత్యేక అధికారి, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, తహశీల్దారు శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, ఇంకొల్లు సర్పంచ్ ఎ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

కనిగిరి : ఎంపీపీ దంతులూరి ప్రకాశం, టిడిపి మండల అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి మండలం ఎన్ గొల్లపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, గంగవరపు నాగిరెడ్డి, మితుకుల శ్రీనివాసులు, కొంగలేటి సూర్యనారాయణరెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గంజిగుంట శ్రీనివాసులు పాల్గొన్నారు.

నగరం : మండలంలోని సిరిపూడి పంచాయతీ పరిశావారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, జడ్పీటీసీ మాన్యం నాగమణి, గుర్రం మురహరి, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, లుక్కా గుడారంకయ్య, సమ్మెట శ్రీహరి పాల్గొన్నారు

బల్లికురవ : మండలంలోని గుంటుపల్లిలో డిప్యూటీ ఎంపిడిఒ అంజనాదేవి పెన్షన్లను పంపిణీ చేశారు.

పీసీపల్లి : మండలంలో 86.34శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు స్థానిక ఎంపిడిఒ జివి కృష్ణారావు తెలిపారు. 4093 మందికి పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిసిపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాపట్ల : ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు ఎంతో ఆసరా కల్పిస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని ఇస్లాంపేటలో పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ రఘునాథరెడ్డి, బొంతు సాంబిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నగరంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న శివప్రసాద్

పెన్షన్ పంపిణీ చేస్తున్న బాపట్ల ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చుండూరు

ప్రజలందరు సంతోషంగా ఉండాలని సిఐ ఎం ఆనందరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలు రోడ్ల మీద కాకుండా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలిని సూచించారు. ప్రైవేటు ఈవెంట్లకు డీజే సౌండ్ ఈవెంట్లకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - అద్దంకి

ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ప్రజల చిరకాల ఆకాంక్ష నేటితో సఫలీకృతమైందని ఇన్‌ఛార్జి ఆర్డీఒ లక్ష్మీప్రసన్న అన్నారు. నూతనంగా ఏర్పాటైన ఆర్డీఒ కార్యాలయాన్ని స్థానిక బంగ్లా రోడ్డులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో తాత్కాలికంగా ఆర్డిఓ కార్యాలయంగా అధికారులు మార్పు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సిఎం, డిప్యూటి సిఎం కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న ట్లు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విశేష కృషితో రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరిశి, అద్దంకి నియోజకవర్గాల్లోని 10 పది మండలాలు అంటే చీరాల డివిజన్ నుంచి 5 మండలాలు, ఒంగోలు నుండి రెండు, కనిగిరి నుంచి మూడు మండలాలు కలుపుకొని 10 మండలాలతో డివిజన్‌గా రూపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు శ్రీచరణ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని పెదగాదెలవర్రు గ్రామంలో శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. పేదల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ పథకం తమ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతర్గత సిసి రోడ్లు గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ మేక ఆనంద కుమారి తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి సమావేశం హాలులో మండల సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. భగవద్గీతలోని 18 అధ్యాయాల్లోని శ్లోకాలు చెప్పి శ్రీ సచ్చిదానంద స్వామి చేత బంగారు పతక, అవార్డు గ్రహించిన వైస్ ఎంపీపీ కోట ప్రసన్నను దుశ్శాలువాతో సత్కరించారు. ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించిందని చెప్పారు. సమావేశంలో ఎఇఒ తేజస్వి, వెటర్నరీ అధికారి మహాలక్ష్మి, చెరుకూరు డాక్టర్ వెంకట సత్యనారాయణ, ఎంఈఓ శివ కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఓ జి సుభద్ర, వెలుగు ఎపిఎం రామకృష్ణ, డిప్యూటీ ఎంపిడిఒ జిఎస్‌డబ్ల్యూఎస్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, ఇంచార్జ డిప్యూటీ ఎంపిడిఒ ఎం శ్రీనివాసరావు, ఎఒ శకుంతల, సీనియర్ సహాయకులు పి నారాయణరావు, హౌసింగ్ రామకృష్ణ, ఎంఈఓ వెంకటరామయ్య, పిఆర్ ఎఇ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

ఛాంపియన్స్‌గా సెయింట్ ఆన్స్ విద్యార్థులు

ప్రజాశక్తి - వేటపాలెం

పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఒవర్ ఆల్ ఛాంపియన్ షిప్ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఒవరాల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల ఒంగోలు దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో చాంపియన్‌షిప్ సాధించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌విడి అనిల్ కుమార్ తెలిపారు. వాలిబాల్, చెస్, షటిల్ బాట్‌మింటెన్ సింగిల్, డబల్స్ పోటీల్లో విన్నర్స్‌గా, కబాడిలో రన్నర్స్‌గా నిలిచి ఒవర్‌ఆల్ చాంపియన్‌షిష్‌ను సాధించినట్లు డిప్లమ డైరక్టర్ డాక్టర్ కె విజయ భాస్కరరెడ్డి తెలిపారు. క్రీడాకారులను పిడి అన్నం శ్రీనివాసరావు, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి అభినందనలు తెలిపారు.రైటప్ ఎడికె 4 : మాట్లాడుతున్న ఎడిఎ బి ఎర్రాయింరసాయన ఎరువులు తగ్గించాలిప్రజాశక్తి – అద్దంకివ్యవసాయంలో రసాయన ఎరువులు తగ్గించాలని ఎడిఎ బి ఎర్రాయిం తెలిపారు. మండలంలోని వెంపరాల, చక్రాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికంగా యూరియా వాడకం వలన భూమి చౌడు బారుతుందని తెలిపారు. మొక్కలకు సూక్ష్మ పోషకాలు అందకుండా పోతున్నాయని, సమపాలల్లో ఎరువులు వాడుకోవాలని సూచించారు. పై పాటుగా యూరియా బదులు నానో యూరియా పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, విఎఎలు శివాని, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలోనే దర్శి ఉంచడం శుభపరిణామం

ప్రజాశక్తి - ముండ్లమూరు

ప్రకాశం జిల్లాలో దర్శి నియోజకవర్గం ఉంచటం ఒక మంచి శుభ పరిణామమని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆర్థిక భారంతో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక ఎస్సీ హరిజన గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తో కలిసి పంపిణీ చేశారు. ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నారపుశెట్టి పిచ్చయ్య, కూరపాటి శ్రీనివాసరావు, ముండ్లమూరు సర్పంచి మేదరమెట్ల నారాయణమ్మ, సోమేపల్లి శ్రీను, ఎం వెంకట్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎం వీరనారాయణ, గుంటుపల్లి రంగనాయకులు పాల్గొన్నారు.

ప్రార్ధనల్లో ఎంఎల్ఎ ఆనందబాబు

కింగ్స్ చర్చి వార్షికోత్సవం

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని మోదుకూరులో కింగ్స్ చర్చి ఆధ్వర్యంలో ఆలయ వార్షిక ప్రతిష్ట ఆరాధనలో శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సేవ, త్యాగం వంటి క్రైస్తవ విలువలు సమాజంలో మరింత విస్తరించాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ప్రజల సంబరాలు

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుండి ప్రకాశం జిల్లాలో విలీనం చేస్తూ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజల సంబరాలు మిన్నంటాయి. పట్టణంలోని బంగ్లా రోడ్డులో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనాలోచితం నిర్ణయంతో బాపట్ల జిల్లాలో కలిపారని నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ హామీ, గొట్టిపాటి రవికుమార్ కృషితో తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేయడం ఆనందనీయమని పేర్కొన్నారు.

కౌన్సిల్‌లో అజెండా ఆమోదం

ప్రజాశక్తి - అద్దంకి

పురపాలక సంఘం అత్యవసర సమావేశం చైర్ పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణం దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధిలో పాల్పంచుకోవాలని కోరారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అర్జునరావు అర్జెండాలోని 23 అంశాలను చదివి వినిపించారు. అజెండాలోని అంశాలకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ డి రవీంద్ర, మేనేజర్ శ్రీదేవి, ఎఇ లోకేష్, టిపిఒ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచికి పరామర్శ

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండల కేంద్రమైన ముండ్లమూరు మాజీ సర్పంచ్ బేతపూడి బ్రహ్మేశ్వరరావును టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించారు. ఇటీవల కాలు ఆపరేషన్ చేపించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సుబ్రహ్మణ్యేశ్వరరావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కూరపాటి శ్రీనివాసరావు, సర్పంచి మేదరమెట్ల నారాయణమ్మ, కూరపాటి శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరావు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు అవలంబించాలి

ప్రజాశక్తి - నగరం

ఎఒ వి రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలోని బొరమదిగపల్లి, ఏలేటిపాలెం రైతులను గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా కృష్ణా జిల్లాలోని ఘంటశాలలోని కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానంకు రైతులను తీసుకువెళ్లి వరి రకాలు పంటల యాజమాన్యం సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలిపారు.

చెరుకుపల్లి : విజ్ఞాన యాత్రల ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వ్యవసాయ విధానాల గురించి అవగాహన కలుగుతుందని రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి అన్నారు. కెవికె ఘంటసాల ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కె సుధారాణి, ఎంపిడిఒ ఎండి ఫారుక్ రైతులకు నూతన సాంకేతిక పద్ధతులు, వ్యవసాయ పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎం వెంకటలక్ష్మి, డాక్టర్ నవీన్, ఎఇఒ రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి క్యాలెండర్-2026ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బుధవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి 37వ డివిజన్ అధ్యక్షులు మేడి కొండ మోహనరావు పాల్గొన్నారు.